658) ధన్నాసి

ప॥ అంతరాత్మ నీయాధీన మంతయు । చింతలు సిలుగులు జీవులకెల్లా ॥

చ॥ చిత్తంబనియెడిసింహాసన మది । వుత్తమపురుష నీవుండెడిది ।
హత్తి యింద్రియము లందు బ్రధానులు । ప్రత్తెక్షరాజ్యముప్రకృతియు గలిగె ॥

చ॥ కన్నులు జెవులును ఘ్రాణము నాలికె । వన్నె మేను నీవాహములు ।
పన్నినకోర్కులు భండారంబులు । సన్నుతి సంసారసంపద గలిగె ॥

చ॥ పుట్టినపుట్టుగు భోగపుకుటారు । పట్టము కర్మానుబంధంబు ।
గట్టిగ శ్రీవేంకటపతివేలిక- । విట్టినీమహిమ లిన్నిట గలిగె ॥